
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(3), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# శ్రీ ఉత్పల సత్యనారాయనాచార్య
# "ఈ జంట నగరాలు-హేమంత శిశిరాలు"
## (SREE UTPALA SATYANARAYANACHARYA E JANTANAGARALU - HEMANTHA SISIRALU)

**[1]Dr. Marke Poloneyes and [2]S Rakesh**
[1]Assistant Professor, Head, Department of Telugu & Principal
University P.G Centre Kollapur, Palamuru University Mahabubnagar, Telangana
[2]Junior Lecturer in Telugu, Government Junior College Boys Mahabubnagar, Mahabubnagar District, Telangana, India

ఈ కావ్యంలో ఆరు ఆశ్వాసాలున్నాయి. ఏ ఆశ్వాసానికి, ఆ ఆశ్వాసము తీర్చిదిద్దబడి ఆద్యంతములలో శోభిల్లిసదీ కావ్యము, పద్య, గద్యములతో కూడిన చంపూ కావ్యం ఇది.

హైదరాబాదులో శిలా ప్రతిమలు ఉన్నాయి. సౌధాలు ఉన్నాయి. విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఇంకా మరెన్నో ప్రదేశాలు ఉన్నాయి. వాటన్నింటి గురించి వ్రాశారు శ్రీఉత్పల. పద్యగతమైన లేదా అర్ధగతమైన చమత్కారము లేని పద్యమే లేదు ఈ కావ్యంలో కొన్ని చోట్ల పద్యాలు కంటే, వచనాలు ఇంకా రసస్ఫోరకంగా ఉన్నాయి.

ఇది వ్యంగ్య ప్రధానమైన కావ్యం. ఇందులోని "హేమంత శిశిరాలు" దీని జనావళి వేదనకు ప్రతీకలు. కవి కాంక్షించే "వసంతం" ప్రజామోదాన్ని సాధించే ఉజ్జ్వల భవిష్యత్తు.

"వసంత సుఖం యథాతథా అస్మిన్నితి వసంత:" వసంతంలో ప్రజలు సుఖంగా ఉంటారు. ఆర్థిక వ్యత్యాసాలు అంతరించిన సమాజ వసంతోదయానికై కవి ఎదురు చూస్తున్నట్టనిపిస్తుంది. ఈ కావ్యం చదివితే.

"శివోత్యంగం శీతేన శిశిరం–" చలితో దేహాన్ని కుంచింప చేసేది శిశిరం. ఈ రెండూ ఉత్పలానికి సరిపడనివే !

ఈ సందర్భంలో షెల్లీకవి చెప్పిన భావ బంధురమైన ఒక పంక్తి జ్ఞాపకానికి వస్తుంది. – "If winter comes can spring be for behind?"

హేమంతం రావడమే జరిగితే ఇక వసంతం రావడం ఎంతసేపు? ప్రజల ఆశలు పండే భవిష్యత్తు సమీపంలోనే ఉన్నది. అది రాక తప్పదు. కావ్యనామంలోనే ఇంతటి చమత్కారం ఉన్నది. ఇక కావ్యం మాట చెప్పనవసరం లేదు.

ప్రథమాశ్వాసము:

శ్రీ వేంకటపతి పదరా
జీవ ద్వంద్వోపచార సేవాఫల సం
భావిత పుణ్యా! గణిత
ప్రావీణ్యా ! కాపగంటి రాజపరేణ్యా ! అంటూ ప్రారంభించారు కవి.

ఈ కావ్యం ఆధునిక జాతివార్తా చమత్కారం కావ్యం అని. అది ఆధునిక వీథిగా తీర్చిదిద్దబడిందని ఖచ్చితంగా చెప్పవచ్చు. కథా ప్రారంభంలోనే 'సెకండ్ హేండ్' పుస్తకాలు అమ్మే అంగడి గూర్చి ఇలా వర్ణిస్తున్నారు ఉత్పల.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(3), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

సినిమా ఖర్చుకై తన పుస్తకా లమ్మి
డింభాళి డబ్బు గడించు చోటు,
సేరు లెక్కన మామగారి గ్రంథా లమ్మి
కోడళ్ళు పొదుపు కన్గొన్న చోటు,

ఇది జాతి వర్ణనం. అంటే సామాజిక వాస్తవస్థితి వర్ణనం. ఇది 'వీధి'లో రక్తి కడుతుంది. సరస్వతి స్వరూపాలైన పుస్తకాలకు ప్రస్తుతం విలువ లేకుండా పోయింది. ఆవిషయాన్ని గురించి కవి పై విధంగా ఆవేదన చెందారు. సినిమాఖర్చు కోసం, ఒకరు పుస్తకాలమ్మితే, మామగారి గ్రంథాలను సేరు లెక్కన తూకం వేసి అమ్మే కోడళ్ళు మరో వైపు, అంటూ పుస్తకాల దుస్థితిని, చెప్పారు. ఎటువంటి మహోద్గ్రంథమైనా దొరుకు చోటు రోడ్డు మీద పాతపుస్తకాల దుకాణమే అంటూ వర్ణించాడు కవి.

కాయగూరలకును ఉల్లిపాయలకును
అంగడులలోను బేరమాడంగరాదు,
గణన కెక్కిన యే పుస్తకమును గాని
ఎంత కడిగిన నిచట తప్పేమిలేదు

కాయగూరలు మాత్రం బేరం ఆడలేము. వాడెంత చెపితే అంతకు మనం కొనాల్సిందే. కాని పాతపుస్తకాలను ఎంత ధరకైనా బేరం ఆడవచ్చు, అంటూ ఒక్క రోజు పోతే పనికిరాని కూరగాయలు, కొన్ని తరాలకు పనికివచ్చే అమూల్యమైన పుస్తకాలకన్న విలువైనవి అంటూ వ్యంగ్యంగా చమత్కరించారు ఉత్పల.

మరుసటిరోజు పిల్లల కోసం పండ్లు కొనుక్కుని, ఇంటికి వస్తూ త్రోవలో ఉన్న గుడికి వెళ్ళాడు.

అంచిత భక్తి తోడ జను
లందుఱు పువ్వులు పండ్లనున్ సమ
ర్పించుచు నుండ, నేనొకటి
రెండు ఫలంబుల నారగింపు సే
యించక చెంతనుండి భజి
యించెడు నప్పుడు స్వామి చూపు నా
సంచియ లోని పండ్లపయి
బడ్డది – చప్పున మాటు వెట్టితిన్
తేకువ చేసి నేడు కొని
తెచ్చిన పండ్లవి నీ కొసంగి, నా
రాకకు వేచి వాకిట ని
లంబి చూచుచు నేవి పండ్లు నా
నా! కొనితేవు నీవెపుడు
నా కను బిడ్డల కేను నిర్దయా
భీకర మూర్తివోలె గని
పించగ లేను ప్రభూ! నిమేషమున్

ఈ విధంగా సమాజంలో పేదవాని జీవితం ఉంటుంది. పిల్లలకోసమని కొన్నపండ్లు భగవంతునికి సమర్పించలేక, భగవంతుని ముందు పండ్లు ఉంచుకొని శూన్య హస్తములు చూపలేక కవి పడే ఆవేదన మన హృదయాన్ని పిండేస్తుంది.

ఈ కావ్యనాయకుడు జేములో పైసాలేక, తెగిన చెప్పును కుట్టించుకోలేక బాధ పడే అతిసాధారణ కుటుంబీకుడు. పరువు గలవాడు, మేధావి వర్గానికి చెందిన వాడు. కవి. నేటి కుళ్ళిన ఆర్థిక వ్యవస్థలో అర్థం లేని వాడు వ్యర్థుడే కదా!

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(3), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

తెగిన చెప్పుతో నతికష్టముగను గదలి
అడుగు నేల నామడయట్టు నడచుసరికి
దెబ్బతిని విలవిలలాడి త్రెళ్ళు పక్షి
పగిది పూర్తిగా తెగినది పాదరక్ష

కష్టంలో కూడా కవిగారికి కవిత్వం వస్తుంది. విలవిలలాడు పక్షితో తెగిన పాదరక్షను పోల్చిన ఉత్పలవారి భావనాబలం ఎంతో అసాధారణమైనది.

ఈ విధంగా 'తెగిన చెప్పు కథ' వ్యంగ్య చమత్కార గర్భితమైన హాస్యంతో మనల్ని నవ్వించినా కథ చివర గుండెను పిండివేస్తుంది. ఆ అన్వేషణలో కవికి మిగిలింది ఆవేదన. మానవ సంబంధాలలోని, కరుణ భావం అవగతమౌతుంది ఇక్కడ. ఈ విధంగా ఈ కావ్యంలోని సన్నివేశ సందర్భాలన్నీ కళ్ళు చేమరింప చేసేవే. ఈ విధంగా ప్రథమాశ్వాసంలో పాత పుస్తకాల అంగడి, దేవాలయ దర్శనం, తెగిన చెప్పు కథ అనే అంశాలు, సామాజిక వాస్తవ స్థితిని, అందులో బ్రతికే జీవుని వేదనను తెలియజేస్తున్నాయి.

ద్వితీయా శ్వాసాన్ని – పైరవీ కథతో ప్రారంభించారు. ప్రస్తుత సమాజపు తీరు తెన్నులను కవి తన దృక్కోణంతో ఆవిష్కరించారు. ఈ పైరవీ సుందరి కథ 'వార్తా' లక్షణ విశిష్టమైనది. ఈ రెండు ఆశ్వాసాలలోని వస్తు కథనంలో చమత్కారం జీవితంగా జాలువారింది. సమాజంలోని ఒక అవస్థావిశేషాన్ని వాస్తవంగా ఉక్తి చమత్కారంతో చెప్పేది, జాతి. సమాజంలోని వ్యవస్థావిశేషాన్ని వ్యంగ్య చమత్కారంగా వ్యాఖ్యానించేదీ, తరువాతి వారికి, సమకాలీన జీవితాన్ని ప్రతిబింబింప చేసేది వార్త.

పదవులుద్యోగాలు పైరవీ వల్లనే
ప్రాప్తించు గాని అర్హతను గాదు
బహుమతుల్ బిరుదులు పైరవీ వల్లనే
లభియించు గాని పాత్రతను గాదు.

మన దేశానికి స్వాతంత్ర్యం లభించి దాదాపు అరవై సంవత్సరాలు దాటుతున్నా సామాజిక వ్యవస్థ మాత్రం ఏమీ మారలేదు. ఏపనీ "పైరవీ" లేనిదే జరగదు. కవి ఒక పని కోసం 'పైరవీని' ఆశ్రయించారు. ఆ పైరవీ చేయించే వ్యక్తి ఒక స్త్రీ. ఆమెకు కవి 'పైరవీసుందరి' అని పేరు పెట్టారు. "బొలారమ్ము నుండి పట్టణంబునకు నీతని బదిలీ చేయింపం గోరెద" అంటు కవి గారి శ్రేయోభిలాషి పైరవీ సుందరికి పరిచయం చేశారు. ఆమె అతన్ని "మీకు ఫోనున్నదా యనినన్ను ప్రశ్నింప, నీగర్భమెవ్వరికైతివని దేవతలచేనడుగంబడిన తారతీరును నొక్క వచనంబు పలుకక యూరకున్న నాచందంబుగని" అంటూ సమాజంలోని సామాజిక అవసరాలను, అవి తీర్చే సాధనాల ఆవశ్యకతను కవి చక్కగా వర్ణించారు. అప్పటి కాలంలోనే ఫోన్ ఆవశ్యకత, చెప్పకనే చెపుతూ ఆవస్తువు లేకపోతే ఎవ్వరూ శిక్షించక పోయినా. ఎవరైనా అడిగితే వ్యక్తి సామాజిక స్థితిని తెలిపే, ఒక వస్తువు అది, కాని 'లేదు' అని చెప్పటానికి కూడా చాలా అవమాన పడతాము, దాన్నే కవి 'తార' అవమానంతో పోల్చారు.


ఉత్పల వారు సృష్టించిన "పైరవీ సుందరి" ఈ క్రింది విధంగా ఉన్నది.

తరుణి " స్నేహ ప్రసంగ మింతయున లేని
మదన దీపిక – రాగము పెదవి పైనె
స్వేదకణ శోభితాలిక చికుర యయ్యు
చెలువ యిసుమంతయును నార్ద్రచిత్తగాదు " అంటూ వర్ణించారు.

చివరకు---

శక్తి హీనత్వమందున శాంతిలేదు
కర్మహీనత యందు మంగళము లేదు
కలమొ కాగితమో పాఅ పలుగొ ఏదొ
దేవ! దయచేసి సుంత పాథేయ మిమ్ము

అంటూ ఈ ద్వితీయా శ్వాసాన్ని ముగించారు కవి. ఒక మధ్య తరగతి వ్యక్తి జీవిత చిత్రణ. అతని మానావమానాలను కవి


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(3), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


ఈ ఆశ్వాసంలో ఎంతో విశ్లేషణతో, అలంకార యుతంగా చెప్పారు.

తృతీయాశ్వాసము కవి కొత్త పుస్తకమును కొని ఇంటికి వెళ్ళటంతో ప్రారంభమవుతుంది.

హస్తమందు క్రొత్త పుస్తకమ్మును జూచి
శాకశూన్యమైన సంచి చూచి
అలిగి కూర్చున్న యాలున్నవానికి
ప్రాత పుస్తకములే ప్రాప్తమగును

కాని ఆమెతో వాదించే ఉద్దేశం కవికి లేదు. ఎందుకంటే "తడవ తడవకు నాదు రాబడిని దెల్పు సుదితి నేమందు నామె యన్నది యు నిజమె" అంటూ తన జీవన విధానాన్ని సమర్ధించుకున్నారుకవి. నాయకుడు పేదసంసారి ఎక్కువ పిల్లలు కలవాడు. అన్ని కష్టములనుభవించు చున్నవాడు. తొలుత అమ్మానాన్నలు కాపాడినారు. తరువాత పెళ్ళాము కట్టడి. తరువాత బిడ్డల ఏలుబడి. తరువాత మనవళ్ళు. ఇంకా స్వాతంత్ర్య మేది? ఇట్లు విచారించగా అతని అంతరాత్మ చెప్పిందిలా ఇదియే జీవితపరమార్థము అని. వ్యక్తి జీవన పరంపరను, దానిలోని అసంతృప్తికి, సమాధానమే జీవితమంటే ఇంతే! అని ఎంతో లోతున్న భావాలను సైతం శ్రీ ఉత్పల అవలీలగా చక్కని పదాలతో క్రింది విధంగా వర్ణించారు.

చిన్నప్పుడెంతయో శిక్షగా జదివించి
అమ్మ నాయనలు కాపాడినారు
పెండ్లైన పిమ్మట బెండ్లాము కట్టడి
తప్పదయ్యెను నాకు నిప్పటికిని,
ఇక నుండి బిడ్డల యేల్బడి లోనుండి
మనెడి కాలమ్ము సంప్రాప్తమయ్యె,
తరువాత మనుమల తళ్ళకు దలయొగ్గి
తాతనై జీవించు దశయు గలదు,
రామ రామ! నాకిక స్వతంత్రమ్మదేది?
లోని కోరిక లెట్లు తీర్చుకొని గలను?
అని విచారంప నా యంతరాత్మ యపుడు
అదియె జీవిత పరుమార్థమని వచించె

ఈ విధంగా తృతీయాశ్వాసము పూర్తియింది.

చతుర్థాశ్వాసము కవి గారి స్నేహితుడైన నూకరాజుకు పట్టణము చూపుటకు బయల్దేరుటతో ప్రారంభమైనది.

నూకరాజు బస్సెక్కలేదు. అపుడు ఎదురుగా ఒక గుఱ్ఱపుబండి కనిపించింది. దాని చూచిన కవి స్నేహితునితో ఇలా అన్నారు.

అదిగో! చూడు మా వైపు నెమ్మదిగ నొదిగి
కులవధూ కటాక్షమ్ముల నలవరించి
రా దొడంగెను బండి గుఱ్ఱమ్మొకందు
ఎక్కి పోదము దానిపై నిద్దఱమును

ఈ విధంగా నెమ్మదిగా నడచి వస్తున్న బండిగుఱ్ఱం. కులవధువులా ఉన్నదనటం లోనూ, ఎక్కిపోదము దానిపై నిద్దఱమూ అనటంలో ఔచిత్యం కంటె చమత్కారం కనిపిస్తుంది.

బండివాని బాధపడలేక గుఱ్ఱాలు
మైథున క్రియాలను మానివైచె
అందువలన నేమో! హయజాతి యభివృద్ధి
దెబ్బతిన్నదిపుడు దేశమందు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(3), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

గుర్రపు బండి వారి హింసలు భరించలేక గుఱ్ఱాలు సృష్టికార్యం మానివేశాయట అందువల్ల హయజాతి అభివృద్ధి దెబ్బతిన్నది. అయితే స్త్రీలు బస్సెక్కిదిగే చోట్ల కఱ్ఱకుంకల సకిలింతలు విని ఇంకా గుఱ్ఱాలు కొన్నయినా బ్రతికి ఉన్నాయని ఈ క్రింది విధంగా చమత్క రించారు కవి. ఇందులో ఏ పద్యానికి ఆ పద్యమే ప్రత్యేకం. కులవధూ కటాక్షమ్ముల నలవరచుకొన్న 'గుఱ్ఱపు భావ చిత్రాన్ని', ఎక్కువ లాగ కూడదు. లాగితే రసాభాసమే.

నగరమున స్త్రీలు బస్సెక్కి దిగెడు చోట్ల
వింతగా వినంబడు సకిలింతలకును
కొంత యూఅటపడి తృప్తి గొన్నవాడు
నశ్వములు కొన్ని బ్రతికి యున్నందులకును

ఇందులో ఉన్న సెటైర్ మనల్ని కడుపుబ్బ నవ్విస్తుంది. ఈ విధంగా ఉత్పలవారి చమత్కృతిని నిరూపించే చిత్రమైన వర్ణనలు ఎన్నో ఈ కావ్యంలో కనిపిస్తాయి. – "Satires can very considerably in tone. They can be crude and vulgar, coarse and brutal, refined and qlegant. Witty and urbane, relaxed and informal, morally committed and didactic, contemptuous and indignant, amused and cynical" – అన్న వివేచనను గమనిస్తే ఉత్పలవారి ఉక్తి చమత్కారంలోని వైవిధ్యం తెలుస్తుంది.

ఈ విధమైన సంఘటన తరువాత మిత్రులిద్దరు అక్కడి నుండి బయలు దేరారు. ఇక్కడితో ఈ ఆశ్వాసం ముగిసింది.

పంచమాశ్వాసము క్రింది వచనంతో ప్రారంభమైనది.

వ: చిత్తంపుము. మఱునాడు రాణిగంజికింజని యచట బస్సెక్కి చాల దవ్వు పయనించి, ముచికుంద వంతెన దాటి చార్మినారౌ న్నత్యంబు పరికించి మక్కామసీదు చక్కదనముం జూచి వచ్చునెడ సాలారు జంగు ప్రదర్శన శాలం ప్రవేశించి యందు మద్యపాన విగళన్మందాక్షలను, శిలీభవన నవ యౌవన యవనలను, సురతాంత సంభ్రమ ద్రుత గృహీత దుకూలాచ్ఛాద్య మానవ పుర్విభవాభిరామలగు శిలారామల రామణీయకంబుల దిలకించి యీక్షణ యుగళంబునకు ద్రష్టవ్యదర్శనఫలంబు సేకూరెనని సంతసించుచు దిరిగివచ్చునెడ నొక విపణివీథిం జూపి.

అంతేకాక రామదాసు బందీయైన గోలకొండ ఖిల్లా, ఎత్తయిన చార్మినారు. నౌబడే పహాడ్, బగెఆయే, హుసేన్‌సాగర్ శీతల జలాలు, సాలారిజంగ్ మ్యూజియమ్, మహబూబ్ కీ మెహంది, గండిపేట తటాక తీరాలు. మొదలైన వన్నీ కళ్ళకు కట్టినట్లుగా వర్ణించారు ఈ ఆశ్వాసంలో కవి.


రానున్న తరాల వారికి జంటనగరాలు ఈనాడు ఎలాఉండేదో రంగుల బొమ్మ గీసి ఈ కావ్యంలో భద్రపరిచారు శ్రీ ఉత్పల.

షష్ఠాశ్వాసము మిత్రులిద్దరూ కలసి గోల్కొండ కోటకు బయలుదేరుటతో ప్రారంభమవుతుంది.

రామదాసు ఋణము దీర్పంగ నిటకు
స్వయముగా వచ్చె శ్రీరామ చంద్రుడవుడు
గోపన తపానవొ! నవాబు క్రోధమునవొ!
అయ్యె నియ్యది మనకు దివ్యస్థలంబు

ఈ విధమైన చరిత్ర గల రామదాసును, అతని రామభక్తి గొప్పతనాన్ని స్ఫురింపచేస్తూ పై విధంగా రచించారు ఉత్పల.

ఈ విధంగా ఈ కావ్యాన్ని శ్రీ ఉత్పల సులభ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కావ్యం ఎంతో సరళమైన భాషలో ఉండి, పండిత, పామరులను అందరినీ ఆనందింప చేస్తుంది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:3(3), March 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

"కావ్యాన్యప్తి యదీమాని వ్యాఖ్యా గమ్యాని శాస్త్రవత్
ఉత్సవ: సుధియామేవ హంత దుర్మేదసోహతా:"

అని ఆచార్య భామహుడు రావణ వధ కావ్యాన్ని వ్యాకణంతో నింపిన భట్టిని తిట్టాడు. కావ్య శాస్త్ర పరిజ్ఞానం కలవాడు కనుకనే ఉత్పల ఇంత మనోజ్ఞనంగా ఈ కావ్యాన్ని తీర్చిదిద్దారు.

హేమంతాన్ని గూర్చి మన పూర్వులు ఇలా చెప్పారు.

"హసంతీం వా హసంతీం వా హసంతీం వామ లోచనామ్
హేమంతే యే న సేవంతే తే నూనం దైవ వంచితా:"

"దురాశేవ దరిద్రస్య తృష్ణేవ కృపణస్యచ
అహో! న విరమత్యేషా హంత హేమంత యామినీ"

హేమంత శిశిరాలు ఒంటివానికి దు:ఖాంతాలు – జంటగూడిన వానికి సుఖాంతాలు. ఈ రెండు అనుభూతులు ఒకే నాణానికి రెండు పక్కలు. ఈ రెండింటిని ఈ కావ్యంలో చక్కగా సమన్వయం చేసి చూపారు శ్రీ ఉత్పల. ఇది ఒక అసాధారణ ప్రజ్ఞ.

రుజా గ్రస్తమైన మానవ హృదయానికి కవితా దిగ్ధములైన చేదునిజాల ఔషధాలతో చికిత్స జరపాలి. ఆపని ఉత్పల వారు ఈ కావ్యంతో చేసారు. సున్నితమైన హాస్యంతో సంఘం వెన్నుమీద చురకలు వేశారు. నల్లమందు మత్తులో పడి ఉన్న సమాజానికి ఒళ్ళు తెలిసేట్లు చేసారు.

ఆనాడు శ్రీనాథుడు తన క్రీడాభిరామంలో ఓరుగల్లు నగరంలోని వెలుగు నీడలకు రూపకల్పన చేశారు. ఈనాడు ఉత్పల మన జంటనగరాల పౌరుల జీవితాలలోని కంటకాలను, కంటికింపైన గులాబీలను దండగా అల్లి అందించారు.

<u>ఉపయుక్త గ్రంధసూచి:</u>

1. మను చరిత్ర – అల్లసాని పెద్దన
2. నీతి శాస్త్రం – పండిత పరిష్కృతం
3. శ్రీభద్రాచల క్షేత్రమహత్య్మం – రంగాచార్యులు పొడిచేటి
4. శ్రీభద్రాచల క్షేత్ర చరిత్రము – రామచంద్రారావు కొండపల్లి
5. రామదాసు చరితం – నరసింహదాసు తూము
6. భక్తరామదాసు చరిత్ర – బాలయ్య దాశరథుల